శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వివరాల సేకరణ

శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ అధికారులు

కామారెడ్డి, జులై 22 : జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు శిథిలావస్థలో ఉండి కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్ల వివరాలను మున్సిపల్ అధికారులు సోమవారం సేకరించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గిరిధర్ మాట్లాడుతూ.. కురుస్తున్న వర్షాలకు కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లల్లో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గిరిగంటి లక్ష్మీనారాయణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారిగా జగన్నాథం

కామారెడ్డి, జూలై 22 : కామారెడ్డి జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారిగా జగన్నాథం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో క్రీడల యువజన సర్వీసుల విభాగంలో అధికారిగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కామారెడ్డిలో ఇప్పటి వరకు పనిచేసిన దామోదర్‌రెడ్డి మెదక్ జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. జిల్లా క్రీడల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జగన్నాథం.. కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మాట్లాడుతున్న బీవీఎం నాయకులు

కామారెడ్డి, జూలై 22 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానంగా విద్యారంగ సమస్యలపై చర్చించాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో చాలా మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. బీవీఎం నాయకులు రవితేజ, యశ్వంత్, అబ్బాస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- 'ప్రజావాణి'కి 91 ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, జూలై 22 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. కామారెడ్డి సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే ఫిర్యాదులను రెవె న్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 91 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్ర మంలో స్థానికి సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో చందర్, డీపీవో శ్రీనివాస రావు, సీపీవో రాజారాం, జిల్లా అధికారులు దయానంద్, భాగ్యలక్ష్మి, కలెక్టర్ ఏవో మసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో రెండు ఫిర్యాదులు..

నాగిరెడ్డిపేట, జూలై 22: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ లక్ష్మణ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ ఆదేశాల మేరకు తప్పకుండా సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 22: పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించనివారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఎస్పీ నాయకులు సాయి బాబా, లింగం తదితరులున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కామారెడ్డి, జూలై 22 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన కుంబాల రాజేశ్ యాదవ్ గత కొంత కాలం నుంచి నిషేధిత గంజాయిని హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తీసుకువచ్చి పట్టణంలో అతనికి తెలిసిన వారికి, స్నేహితులకు, ఇతరులకు విక్రయిస్తూ జులాయిగా తిరుగుతున్నాడన్నారు. అయితే అతని కదలికపై అనుమానంతో సరైన సమాచారంతో సోమవారం కామారెడ్డి బస్టాండ్ వద్ద రాజారాం, తమ సిబ్బందితో రాజేశ్‌యాదవ్‌ను పట్టుకున్నారు. అతని వద్ద సుమారు 740 గ్రాముల ఎండు గంజాయి లభించింది. వెంటనే అతడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చి విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. రాజేశ్ యాదవ్ కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సుమారు ఏడు నుంచి ఎనిమిది కేసుల్లో నేరస్తుడిగా ఉన్నాడని, ఇతడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు పంపినట్లు పట్టణ సీఐ తెలిపారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలి

- బీజేపీ నాయకుల డిమాండ్
- తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేత

జిల్లా కేంద్రంలో ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు

కామారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ మాచారెడ్డి/ భిక్కనూర్/రాజంపేట్/నస్రుల్లాబాద్/బాన్సువాడ టౌన్, జూలై 22 : కామారెడ్డి ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలుచేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లాకేంద్రంతోపాటు మాచారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, భిక్కనూర్, రాజంపేట్, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లో ఆర్ఐ, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలేదని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో ఆర్ఐకి వినతిపత్రం ఇచ్చినవారిలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మాదాస్వామి యాదవ్, జిల్లా అధ్యక్షుడు తోట బాలరాజు, జనరల్ సెక్రటరీ కాసర్ల రాజలింగం, రమేశ్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు లక్ష్మీపతి, మాచారెడ్డిలో మాచారెడ్డి, పాల్వంచ బీజేపీ మండల అధ్యక్షుడు సురేశ్, అనిల్, భిక్కనూర్‌లో ఓబీసీ మండల అధ్యక్షుడు శంకర్, రాజంపేటలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బల్ల కిశోర్, జిల్లా నాయకులు వెంకటేశ్, బాల్‌రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీను, గ్రామ అధ్యక్షులు గుర్రాల రాము, మనోహర్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్, రాజు, భాను, నవీన్, నస్రుల్లాబాద్‌లో కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హన్మాండ్లు యాదవ్, బీజేపీ మండలాధ్యక్షుడు సాయిలు, బీర్కూర్ మండల మండలాధ్యక్షుడు సాయి, నాయకులు శ్రీనివాస్, యోగేశ్, సాయిబాబా, సతీశ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బ్యాంకు లింకేజీ టార్గెట్‌ను పూర్తి చేయాలి

కామారెడ్డి, జూలై 22 : బ్యాంకు లింకేజీ టార్గెట్‌ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న బ్యాంకు లింకేజీ టార్గెట్‌ను నెలల వారీగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని డీఆర్డీఏ చందర్‌ను ఆదేశించారు. అలాగే మహిళా శక్తిలో భాగంగా గుర్తించిన అన్ని రకాల యాక్టివిటీలు, గ్రౌండింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీపీఎం రమేశ్, రవీందర్, సుధాకర్, వకుళ పాల్గొన్నారు.

దేవాలయ భూములు కౌలుకు వేలం

మాచారెడ్డి,జూలై 22 : మండలంలోని చుక్కాపూర్ ఆలయానికి సంబంధించిన దేవాలయ భూములను కౌలు చేయుటకు సోమవారం వేలం నిర్వహించారు. సుమారు 4.3 ఎకరాల ఆలయ భూమిని కౌలుకు వేలంగా నిర్వహించగా గ్రామానికి చెందిన రైతులు పలంచ ఎల్లయ్య, గడ్డం రాజిరెడ్డి, సత్యంరెడ్డి, కిష్టారెడ్డి వివిధ సర్వేనంబర్లలో దక్కించుకున్నారు. ఏడాది కాలపరిమితి కోసం రూ.55 వేలకు వేలం నిర్వహించగా సగం డబ్బులు రూ.27,500 వెంటనే చెల్లించారు. కార్యక్రమంలో ఈవో శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి, సిబ్బంది సంతోష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానించిన పాఠశాల సిబ్బంది

మాచారెడ్డి/దోమకొండ/పెద్ద కొడప్‌గల్, జూలై 22 : మాచారెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీశ్ సుల్తానాబాద్‌కు బదిలీ అయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిండెంటెంట్ ప్రమోద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, అటెండర్ అర్జున్ బదిలీ అయ్యారు. వారిని మాజీ వైస్ఎంపీపీ జీడీపల్లి నర్సింహారెడ్డి సోమవారం సత్కరించి వీడ్కో లు పలికారు. దోమకొండలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెం ట్లు అవేజుద్దీన్, భరత్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు వారిని సన్మానించారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ, ఉద్యోగోన్నతులపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం కమల, ఉపాధ్యాయులు కిషన్, చంద్రకాంత్, కిశోర్ పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాల పరిశీలన

నిజాంసాగర్, జూలై 22: మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో ఏఈవో మధు సోమవారం రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలను పరిశీలించారు. రుణమాఫీ నేపథ్యంలో పాస్ పుస్తకాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతులు గంగారెడ్డి, బాల్‌రెడ్డి, గంగారాం, దేవయ్య, పాపయ్య, రామాగౌడ్ ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ఎల్లారెడ్డి రూరల్, జూలై 22: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సమాచార హక్కు చట్టంపై సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు సమాచార హక్కు, విద్యాహక్కు తదితర చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శోభన్ రాథోడ్, మంజూర్‌ఖాన్, ప్రభాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి, జూలై 22: రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎల్లారెడ్డి, గాంధారి మండలాల వ్యవసాయాధికారులు ముఖీద్, నరేశ్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అర్హులైన రైతుల నుంచి వ్యవసాయశాఖ ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన రైతులు సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు జూన్ 28వ తేదీ వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

నాగిరెడ్డిపేట, జూలై22: వర్షాకాలంలో గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పర్బన్న సూచించారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలోమాట్లాడారు. ఎక్కడా వర్షం నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగుకాలువలు శుభ్రం చేస్తూ బ్లీచింగ్‌పౌడర్ చల్లాలన్నారు. ట్యాంకులను శుభ్రంచేసి, పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయించాలన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

నిధులు కేటాయించాలి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 22: ప్రభుత్వ విద్య బలోపేతానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలని, తరగతికి ఒక గదిని, ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లకు బోధనేతర పనులను అప్పగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

సేంద్రియ ఎరువులను వాడాలి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 22: రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ విస్తీర్ణాధికారి రాజాగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. సేంద్రియ ఎరువులతో భూసారం పెరిగి, అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. బస్తాలకొద్దీ రసాయనిక ఎరువులు వాడుతున్నా కేవలం ఒకటి, రెండు పోషకాలు మాత్రమే అందుతున్నాయని పేర్కొన్నారు.

మహంకాళి బోనాల జాతర

దోమకొండ, జూలై 22: మండల కేంద్రంలోని చాముండేశ్వరీ అమ్మవారి బోనాల సందర్భంగా సోమవారం మహంకాళి జాతర కొనసాగింది. అమ్మవారి ఆలయంలో సాయంత్రం అమ్మవారి చీరల వేలం నిర్వహించారు. దోమకొండలో వార సంత ఉండడంతో గ్రామస్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో ఆలయం కిక్కిరిసిపోయింది.

ఏకకాలంలో రుణ మాఫీ చేయాలి

మాట్లాడుతున్న విండో చైర్మన్లు

భిక్కనూరు, జూలై 22: ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని మండలంలోని విండో చైర్మన్లు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి గతంలో చెప్పారని గుర్తుచేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండానే సంబురాలు చేసుకోవడం విడ్డూరమని విమర్శించారు. కామారెడ్డి నియోజకవర్గంలో 13,972 మంది రైతులకు రూ.లక్షలోపు రుణాలు ఉండగా 2,974 మందికి మాత్రమే రుణమాఫీ వర్తింపజేశారని తెలిపారు. మిగతా 10,998 మందికి ఎందుకు రుణమాఫీ వర్తించదని వారు ప్రశ్నించారు. సమావేశంలో విండో చైర్మన్లు నల్లవెల్లి అశోక్, వెంకట్ రెడ్డి, భూంరెడ్డి, తిరుపతి గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

దోమకొండ, జూలై 22 : మండల కేంద్రానికి చెందిన పిట్ల రాజయ్య(60) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు సమాచారం. గ్రామానికి చెందిన రాజయ్య మేస్త్రీ పని చేస్తూ జీవించేవాడని, సోమవారం మండల కేంద్రంలో ఇంటిలోని కరెంట్ బల్బు మారుస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగలగా వెంటనే దోమకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందగా.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించినట్లు దవాఖాన వర్గాలు తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

నాగిరెడ్డిపేట, జూలై 22: జీవితంపై విరక్తి చెంది ఒకరు పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వదలపర్తి గ్రామానికి చెందిన మంగళి దుర్గయ్య(62) కొన్నేండ్లుగా పక్షవాతం రావడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. భార్య గోపమ్మ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. ఆదివారం గోపమ్మ తన భర్తకు భోజనం తినిపించి కూలీ పనులకు వెళ్లింది. సాయంత్రం ఇంటికి వచ్చిన గోపమ్మకు భర్త నురగలు కక్కుతూ కనిపించడంతో వెళ్లి చూడగా పురుగుల మందు తాగినట్లు చెప్పి డబ్బాను చూపించాడు. వెంటనే గోపాల్‌పేట జేఎస్ఎం దవాఖానకు తరలించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భార్య గోపమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★నేను కజ్జపు శ్రీనివాస్ తండ్రి కజ్జపు రాజయ్య నివాసం: 1-10-67, ముషాఫ్‌భాగ్, లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం, కామారెడ్డి నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.J5374395 గలది. కామారెడ్డి పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వైపు బైక్ పై వెళ్ళుచుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినది. దయచేసి ఎవరికైనా దొరికినచో సం॥ 8008099150
NT-340074

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహాగని. ప్రీ మెయింటెనెన్స్, 10 సం॥లలో లక్షల ఆదాయం. Cont: 8500664291.
NT-325890

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయండి

ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాస్‌ను నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- రామారెడ్డి మండల కేంద్రంలో ధర్నా
- ఆర్అండ్‌బీ అధికారి నిలదీత

రామారెడ్డి, జూలై 22: మండల కేంద్రంలో చేపట్టిన వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని డి మాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. మండల కేంద్రం నుంచి రాజన్నసిరిసిల్లతోపాటు నిజామాబాద్ జిల్లాలోని భీమ్‌గల్, ధర్పల్లి వెళ్లడానికి పదినెలల క్రితం అప్పటి స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి కాంట్రాక్టర్ అలసత్వంతో నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు వెళ్లడానికి తాత్కాలికం గా రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో గంగమ్మ వాగు ఉధృతికి తాత్కాలికంగా వేసిన రోడ్డు కుంగిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆదివారం రాత్రి అక్కడికి చేరుకొని రోడ్డును మూసివేసి కన్నాపూర్, పోసానిపేట మీదుగా దారి మళ్లించారు. దీంతో ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ధర్పల్లి, భీమ్‌గల్ వెళ్లడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కాం ట్రాక్టర్, సంబంధిత అధికారులు వచ్చే వరకు కదిలేదిలేదని భీష్మించుకుకూర్చోవడంతో ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాస్ అక్కడికి చేరుకున్నారు. పనుల్లో జాప్యంపై ఆయనను నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్ చొరవ తీసుకొని బ్రిడ్జి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు గురజాల నారాయణరెడ్డి, పడిగెల శ్రీనివాస్, కె. గంగారాం, లింబాద్రి నాయక్, రామారెడ్డి మా జీ ఉప సర్పంచ్ ప్రసాద్, లింగపూరం శంకర్, గజ్జెల రాజేందర్, బాల్‌దేవ్ అంజయ్య, మహిపాల్, రాంరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లిలో కంటి వైద్య శిబిరం

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న నేత్ర వైద్యుడు

లింగంపేట, జూలై 22: మండలంలోని లింగంపల్లి గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధ్వర్యంలో సోమవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 54 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 12 మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించినట్లు నేత్ర వైద్యుడు హరికిషన్ తెలిపారు. మోతి బిందు ఉన్న వారికి బాన్సువాడ పట్టణంలోని లయన్స్ కంటి దవాఖానకు రిఫర్ చేశామన్నారు. మరో 17 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరికి కంటి అద్దాల కోసం సిఫారసు చేసినట్లు తెలిపారు. శిబిరంలో నేత్ర వైద్య నిపుణుడు హరికిషన్, సీహెచ్‌వో రమేశ్, ఏఎన్ఎం రాజమణి, ఆశ కార్యకర్తలు రాణి, స్వరూప పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక వైద్య శిబిరం

లింగంపేట, జూలై 22: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం నుంచి శనివారం వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో చాలా మంది వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారని ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమునాలు సేకరించి చికిత్స అందిస్తామన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మద్నూర్, జూలై 22: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గ్రామస్తులకు సోమవారం సైబర్‌నేరాలపై ఏఎస్సై సాయన్న అవగాహన కల్పించారు. ఎవరికైనా ఫోన్‌కు మెస్సేజ్‌లు వస్తే స్పందించవద్దని, ఓటీపీ చెప్పవద్దని సూచించారు.ఎటువంటి లింక్‌లు ఓపెన్ చేయవద్దన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్‌నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొదన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రమాదకరంగా గుజ్జుల్ వాగుపై వంతెన

గాంధారి, జూలై 22: మండలంలోని గుజ్జుల్ వాగుపై నిర్మించిన లోలెవల్ వంతెన ప్రమాదకరంగా మారింది. గతేడాది కురిసిన వర్షాలకు వంతెన కిందిభాగంలోని మట్టి కోతకు గురికావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత దెబ్బతిన్నది. ఈ వంతెనపై నుంచి గుజ్జుల్, దుర్గం, లొంకతండా, జెమిని తండా, బీర్మల్ తండా, కొత్తబాదీ తండాలకు చె